# యేసు మరణము జయించి లేచెన? కార్యక్రమము 3

ఈరోజు ఒక ప్రత్యేక చర్చకు మిమ్ముని ఆహ్వానిస్తున్నాను ఇక్కడ మన మధ్యలో ప్రపంచ ప్రఖ్యాత తాత్విక నాస్థికుడైన డా. ఆంటోని ఫ్లూ, ఈయన మునుపు ఆక్సఫర్డ్ విశ్వవిద్యాలయపు అధ్యాపకుడు, మరియు మరొకరు క్రైస్తవ తాత్వికుడు మరియు చరిత్రకారుడైన డా. గేరి హబర్మాస్, ప్రస్తుతము లిబర్టీ విశ్వవిద్యాలయములో తాత్విక  భాగమునకు అధ్యాపకుడిగా పనిచేస్తున్నారు. నేటి వారి చర్చనియాంశము యేసు మరణమును జయించి లేచినాడా?

లేదు. నేనిక్కడ చెప్పాలనుకున్న దేమంటే పౌలు నిజముగా దేనిని చూచాడు. పునరుత్తానుడైన క్రీస్తును చూచానని అతడు దేనిని చూసి అనుకున్నాడు. కాని అతనికి కనిపించి అతని తోటివారికి కనబడనటువంటి విధముగా పునరుత్తానుడైన క్రీస్తు కనిపించాడాలా లేక మరేదైనా జరిగిందా.

ప్రతి విమర్శకులను శిష్యులు పునరుత్తానుడైన యేసును చూసినట్లుగా భావించుకున్నారని అంటున్నారు. కనుకఇక్కడి సమస్యేమంటే. పునరుత్తానుడైన యేసునే చూచామని శిష్యులు భావిస్తున్నారు, కనుక ఇక్కడ భ్రాంతి ఉండే అవకాశము లేదు, ఇక మనకు తెలిసినంత వరకు మరొకటేదీ ఉండే అవకాశము లేదు. మనకు తెలిసినతవరకు ఇది ఒక అద్భుత సన్నివేశము.

దీనికి ఏపేరు పట్టుట సరైనదో నాకు తెలియడములేదు. నాకేమి కఠినముగా అనిపిస్తుందంటే వారికి కనిపించినట్లుగా చెబుతున్నది భ్రాంతి చేతనా లేక మరేదైనా, లేక మీరు దానిని భ్రాంతి అని లేక దర్శనమని లేక మరేదైనా అని చెప్పగలరా.

పౌలు దీనిని భ్రాంతి కాదు అని స్పష్టము చేస్తున్నాడు.

అది అతనితో నున్న వారికి కనిపించక పోతే అప్పుడది భౌతికమైన శరీరము అయుండక పోవచ్చును.

ఇది అతనితో నున్న వారికి కనిపించలేదని ఎవరన్నారు.

క్రైస్తవ విశ్వాసము క్రీస్తు పునరుత్థానము పైననే ఆధారాపాడి అయితే నిలుస్తుంది లేక పడిపోతుంది. క్రీస్తు మృతులలోనుండి లేచినట్లైతే అప్పుడు క్రైస్తవ విశ్వాసము సత్యము. లేకున్నట్లైతే క్రైస్తవ విశ్వాసము అబద్ధము. అపోస్తలుడైన పౌలు కూడా చెబుతున్నాడు, "క్రీస్తు లేపబడియుండనియెడల మేము చేయు ప్రకటన వ్యర్థమే, మీ విశ్వాసమును వ్యర్థమే. మీరింకను మీ పాపములలోనే యున్నారు." ద జాన్ ఆంకర్ బర్గ్ షోలోని ఈ ప్రత్యేక చర్చకు మిమ్ముని ఆహ్వానిస్తున్నాము.

***

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** స్వాగతం! మనమధ్య ఇద్దరు ప్రత్యేకమైన అతిధులు ఉన్నారు వారు చర్చిస్తున్న అంశము, యేసు మరణమును జయించి లేచినాడా? వారెవరంటే: డా. ఆంటోని ఫ్లూ, ప్రపంచములోని అనేకులా చేత ప్రసిద్ధ తత్వవేత్తగా నాస్తికునిగా పరిగణించబడుతున్నాడు; ఆయన 23 పుస్తకాలకు పైగా రచించారు వాటిలో కొన్ని హ్యూమ్స్ ఫిలాసఫీ అఫ్ బిలీఫ్స్, గాడ్ అండ్ ఫిలాసఫీ, ఇంట్రడక్షన్ టు వెస్టర్న్ ఫిలాసఫీ, ద ప్రిజమ్సన్ అఫ్ ఎతీయిజం మరియు అదర్ ఫిలోసోఫికల్ ఎస్స్ ఆన్ గాడ్, ఫ్రీడం, అండ్ ఇమ్మొర్టలిటీ.

మన రెండవ అతిధి డా. గేరి హెబెర్మాస్, ప్రఖ్యాత క్రైస్తవ తత్వవేత్త మరియు చరిత్ర కారుడు, ఆయన అనేకులా చేత యేసు పునరుత్థానమును గురించిన చారిత్రక సాక్ష్యములను వివరించుటలో ప్రముఖుడని ఎంచబడినవాడు. గేరి 21 పుస్తకాలను రచించారు వాటిలో కొన్ని ద హిస్టారికల్ జీసస్: ఏన్షియంట్ ఎవిడెన్స్ ఫర్ ద లైఫ్ అఫ్ క్రైస్ట్, ఇన్ డిఫెన్స్ ఆఫ్ మిరకిల్స్, మరియు వై బిలీవ్? గాడ్ ఏక్సిస్ట్!

ప్రియులారా, మీరిక్కడ ఉండుట మాకెంతో సంతోషము.

మనమిప్పుడు అసలైన విషయాన్ని చర్చించనున్నాము, డా. హెబెర్మన్, ఎందుకనగా క్రైస్తవులు యేసు క్రీస్తు నిజముగా  భౌతిక శరీరముతో పునరుత్థానమైనాడని విశ్వసిస్తున్నారు. ఇప్పుడు,

మనము భ్రాన్తిని గురించిన విషయాలను చర్చించాము. మరియు అందరు విమర్శక పండితులు అంగీకరించిన 12 చారిత్రక సత్యములను గురించి చర్చించుకున్నాము. మరియు మనము చివరికి నాలుగు విషయాలకు చేరుకున్నాము. ఒకటమంటే, కొందరు యేసు నిజముగా సిలువలో మరణించాడని నమ్ముటలేదు. మరొక మాటలో, టోనీ కార్యక్రమ ప్రారంభములో చెప్పినది, "ఆయన జన్మ దినముకూడా మనకు కశ్చితముగా తెలియదు; మనకు మరణ దినముకూడా తెలియదు". వాటి సంగతేమిటి? యేసు నిజముగా సిలువలో మరణించాడని మనకెలా తెలుస్తుంది? వాటితో ప్రారంబిద్దాము. దీనిని నిరూపించే నూతన నిబంధనకు వెలుపల సాక్ష్యములేవైనా కలవా?

**డా. గేరి హెబెర్మాస్:** మంచిది, నేను సిలువ మరణమును గమనించినప్పుడు, మనము భిన్న దూతలనుండి సమాచారం దొరుకుతున్నది. మొదటిగా, వైద్య సమాచారం; మీకు పండితులనుండి క్లిష్ట సమాచారం దొరికింది; మరియు బైబిలుకు వెలుపటి నుండి అనేక రకముల సమాచారం ఉన్నది. నేను మునుపే చెప్పినట్లుగా జాన్ డొమినిక్ క్రొస్సాన్ మరియు మార్కస్ బోర్గ్ ఇద్దరు కలిసి జీసస్ సమినరీని స్థాపించారు, వారిద్దరూ చెప్పినది యేసు సిలువలో మరణించాడన్న విషయము పురాతన కాల విషయాలు ఎంత సత్యము అంత సత్యము అన్నారు, కశ్చితముగా క్రీస్తు జీవితములో. వారెందుకలా చెప్పి యుండవచ్చు?

మంచిది, వైద్య సత్యములు ఇవి క్లుప్తముగా అమెరికను మెడికలు అసోసియేషను వారి వార్తా పత్రికలలో 15 సంవత్సరాల క్రితం వ్రాయబడిన వ్యాసము, మరియు ఇలా ఇంకా అనేక డజనుకు మించిన రచనలు కలవు. సిలువ మరణము ముఖ్యముగా గాలి ఆడనివ్వకుండా చంపుట వంటిది. సిలువ దగ్గర నిలువ బడిన వ్యక్తి శతాధిపతి అయినా లేక మరెవరైనా అక్కడ EEG లేక EKG ఉంచుకొనవసరము లేదు. మీరు సిలువలో క్రిందికి కొంత సమయము వ్రేలాడితే - ఒత్సాహికుల పరిశీలనలో తేలిన దేమంటే కేవలము 12 నిమిషాల్లో జీవించిగలరు- మీరు కొంత సమయము క్రిందికి వ్రేలాడుతున్నప్పుడు, మీరు నటించడములేదు, మీరు చనిపోయారు.

అయితే ప్రక్కలో బల్లెపు పోతూ మీకు సమస్యగా ఉన్నది, ఇది యోహాను సువార్తలో కనబడుతున్ననూ బైబిలుకు వెలుపటి రెండు వ్రాతలు దీనిని ధ్రువీకరిస్తున్నవి - ఒకటి రోమీయుల; ఒకటి క్రైస్తవుల - వారిది చేసిరని చెబుతున్నవి. వారు ఆయనకు చిరకను ఇచ్చారు.

మీదగ్గర విమర్శకుడైన డేవిడ్ స్ట్రాస్ ఉన్నారు, ప్రముఖ విమర్శకుడు, యేసు సిలువనుండి తప్పించుకుని జీవించే యున్నట్లైతే అప్పుడు కఠిన సమస్య ఎదురౌతుంది. ఎందుకంటే ఆయన తన శిష్యులకు చూపించుకుంటున్నాడంటే మనకు ఎదురౌతున్న సమస్య ఆయన జీవించి యున్నాడు కాని పునరుత్థానుడు కాలేదు. మరియు వారు ఆయన పునురుత్థాన మాగుంట నమ్ముకుంటే క్రైస్తవ విశ్వాసమే లేదు. ఇప్పుడు, ఇది వైద్యములో ఇది కొంత భాగము.

నేను బోర్గ్ మరియు క్రొస్సన్ గురించి చెప్పాను. వారెందుకిలా ఆలోచించారు? మంచిది, దీనికి అనేక కారణములున్నవి. మరియు ఇక్కడ వారు సువార్తలను చాలా కశ్చితమని భావించారని అనుకుంటున్నాను. కాని బైబిలుకు వెలుపటి సమాచారమును మీరు అడుగుతున్నారు, యేసు జీవించిన కాలములో 100 - 150 సంవత్సరాల మధ్య కాలములో వ్రాయబడిన క్రైస్తవేత్తర, 17 బైబిలు వెలుపటి సమాచారములలో మూడింతలలో రెండవ భాగము అనగా 12 విషయాలు సిలువ మరియు దానికి సంబందించిన వాటిని వ్యక్తము చేస్తున్నవి. మరియు మనకిక్కడ పౌలు అందరినీ మించిన పండితుడు...

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** వాటిలో కొన్నిటిని నాకు చెప్పండి. బైబిలేతర సమాచారాలలో కొన్నిటిని చెప్పండి.

**డా. గేరి హెబెర్మాస్:** బైబిలేతర సమాచారాలు: టాకిటసు యేసు సిలువలో మరణించాడనే సత్యాన్ని వ్రాసాడు. పొంతు పిలాతు యూదామీద గవర్నరుగా ఉన్నాడని చెప్పాడు. మరియు టిబెరియసు కూడా గవర్నరని చెప్పాడు. మరియు లూసియాను ఉన్నాడు, ఈయన గొప్ప వ్యంగ్యుడు, ఆయన ఈయనను "సిలువ వేయబడిన జ్ఞాని" అంటున్నాడు. మరియు మారా బార్-సెరపియన్ ఉన్నారు, అతను తన కుమారునితో తన జీవితమును మిగిలిన వాటిని మనకిచ్చిన యేసును వ్యతిరేకించమంటున్నాడు. యోసీపసు, ఒక వచన భాగములో, ఆయన చూడటానికి వ్యతిరేకించినా సిలువను గురించిన విషయాన్ని, ఆయన మరణించాడని అందరూ విశ్వసిస్తున్నాడంటారు. మరియు యోసీపసు తిబెరియా కైసరును కూడా ప్రస్తావించాడు. కనుక ఇక్కడిది సరిపోతుంది. గ్నోస్టికు రచనలలో కూడా ఇవి వ్రాయబడినవి. మీదగ్గర తల్లస్ మరియు ఫ్లేగోన్ ఉన్నారు, ఇద్దరు పండితులు యేసు సిలువలో మరణించిన సమయములో ప్రపంచములో చీకటి అలుముకున్నదని చెప్పారు. కనుక ఇలాటి సాక్ష్యములు అనేకము కలవు. మరియు

మనమిద్దరము ముఖ్య సాక్షిగా పిలుస్తున్న పౌలు కూడా ఇక్కడ ఉన్నారు. పౌలు అనేక పర్యాయములు యేసు సిలువ మరణమును ప్రస్తావించుచూ అదే తన బోధలోని ప్రధాన అంశమంటున్నాడు.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** సరే, కాని ఖురానులో యేసు సిలువలో మరణించలేదు అని ఉన్నది మరి దీనిపై మీ వివరసేమిటి?

**డా. గేరి హెబెర్మాస్:** 1985 లో ప్రశ్నోత్తరాల కార్యక్రమం నిరవహించినప్పుడు వచ్చిన ప్రజలలో నుండి ఒక విద్యార్థి అడిగిన ప్రశ్న, వారు సరిగా అర్ధము చేసుకొనియుండరు, కాని అడిగినది, "మీరు యేసు సిలువలో మరణించలేదని నమ్ముతున్నారా". ఆయన స్వీన్ సిద్ధాంతమును చెత్త అని పిలవడము గుర్తున్నది.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** ఇప్పుడు, జాన్ డొమినిక్ క్రొస్సాన్, ఆయన యేసు సిలువలో మరణించిన సంగతి నమ్ముతున్ననూ, తరువాత అతడు చెత్త కుప్పలో పడవేయబడి కుక్కలచే చీల్చివేయబడి యుండవచ్చు అంటున్నాడు. ఆయన సమాధిలో ఉంచబడుటను నమ్మడములేదు. ఇప్పుడు, యేసు సమాధి చేయబడిన సమాధి, దీనిని తెలుపుతుంది. దానికి సాక్ష్యమేమిటి? మొదటిగా, ఆయనను సొంది చేసి. ఆయన సమాధిలో ఉంచబడినాడా? దాని కేమైనా సాక్ష్యాలున్నవా?

**డా. గేరి హెబెర్మాస్:** మంచిది, ఇక్కడ క్రొస్సాన్ గురించిన ఆసక్తికర విషయమేమంటే అతని తోటివారు ఈవిషయములో అతనితో అంగీకరించరు. దీనికి ఒక చిన్న సాక్ష్యము కూడా లేదు, చిన్నది కూడా, అదేమిటంటే యేసు ఎవ్వరో తెలియనటువంటి వాని సమాధిలో లేక అలా బయట వదిలివేయబడలేదు. ఆయన సమాధి చేయబడినాడనేందుకు చాలా సాక్ష్యాలున్నవి... దానినిలా గమనిద్దాము - నేను ఒక నిమిషములో ఆ సమాచారము వస్తున్నది- క్రొస్సాన్ ఆయన ప్రత్యేక స్థలములో సమాధి చేయబడినాడని చెబుతున్నాడు కాని ఏ సమాచారము లేదు. మరియు మీకు తెలిసినట్లుగా, ఇది సాధారణముగా క్రైస్తవులు, క్రైస్తవులముగా అనేక సార్లు మనము వారి మాటలకు ఎక్కడిదా సమాచారం? ఎక్కడిదా సమాచారం? అంటాము. నాకు ఆశ్చర్యం కలిగించేది, డా. క్రొస్సాన్ కు ఆయన అందరితో పాటుగా సమాధి చేయబడి తరువాత కుక్కలచేత తినివేయబడినాడని చెప్పుట సులభమే. మీరనొచ్చు, "రుజువేమిటో చూపించండని",

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** మంచిది, టోనీ. మనమింకా ఈ విషయముపైననే చర్చిస్తున్నామా?

**డా. ఆంటోని ఫ్లూ:** మంచిది, నా ఆలోచన ప్రకారము ఈ విషయములో మనము పూర్తిగా సువార్తలపైననే ఆధారపడి యుండవలసి వస్తున్నదేమో, అవునా? ఈ విషయానికి వస్తే.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** అలానే ఉన్నామా?

నేనంగీకరించను.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** ఎందుకు? అక్కడ మీ ప్రియులతో మాట్లాడండి.

**డా. గేరి హెబెర్మాస్:** అవును, నా ప్రియులకు చెప్పండి. మంచిది, రెండు ఉదాహరణలు: అపో. కా. 13. అపొస్తలులా కార్యములలో అనేక సిద్ధాంతపర వచన భాగములు, చిన్న సిద్ధాంతాలు ఉన్నవి. మరియు అపో. కా. 13 లో ఆయన సమాధిలో ఉంచబడినట్లు మరియు దేవుడాయనను లేపినట్లుగా ఉన్నది. [అపో. కా. 13:29-30] కనుక కాలీ సమాధి ఇక్కడ ఉన్నది.

తిరిగి మన ప్రియుడైన పౌలు దగ్గరకు. 1 కొరింథీ 15, పౌలు ఒక పెద్ద వాక్యమును వ్రాస్తూ దానిలో " మూడు సార్లు హోటి నిబంధన" ఉపయోగిస్తున్నాడు. హెబ్రీ బాషలలో దాని అర్ధము... మంచిది, హెబ్రీ ఆలోచనలో, కాని గ్రీకులో చూస్తే, ఇది ఇలా వ్రాయబడింది: పౌలు లేఖనముల ప్రకారము క్రీస్తు మన పాపములనిమిత్తము మృతిపొందెను, సమాధిచేయబడెను, మూడవదినమున లేపబడెను, తరువాత కనబడెను. [1 కొరింథీ 15:3-5].

కనుక, నాకు తెలిసిన ఒక వ్యక్తి చనిపోయి, సమాధిచేయబడి, లేచి, కనిపించుట అనే ప్రక్రియలో సమాధి చేయబడినది తిరిగి లేచుట అనే విషయము లేకుండా ఊహించుట కష్టము. సమాధి చేయబడినది తిరిగి లేచిందనే విషయములో పౌలు చాలా స్పష్టముగా ఉన్నాడనుకుంటాను. మీకిది అర్ధమయింది "మరియు, మరియు, మరియు"- మూడు సార్లు హోటి నిబంధన. "ఆయన చనిపోయెను; సమాధి చేయబడెను; తిరిగి లేచెను; అందరికీ కనిపించెను".

మరియు ఫిలిప్పీ 3:11 వచనాన్ని గమనిస్తే: ఎక్ అనస్టాసోస్, "మృతులలోనుండి లేచుట". ఈ రెండిటి సమ్మేళనములు ఎలా అర్ధము చేసుకుంటారు మరియు ఒక పరిసయ్యునిగా లేచినటువంటిది

సమాధి చేయబడినది కాదని ఎలా నమ్ముతారు, పౌలు తప్పక కాళీగా ఉన్న సమాధి చూచాడని అనుకుంటాను.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** అవును, ఇది తిరిగి అక్కడికి నడిపిస్తుంది. ఆయన దానిని 55 లో వ్రాసియుంటే, 51 లో అతడు బోధించి యుంటే; ఆయన దీనిని 35 లో పేతురు దగ్గర తెలుసుకుంటే. పేతురు దానిని మరొక చోట నేర్చుకోవాలి, మరియు ఆయన అందరునూ ఇదే విషయాన్ని బోధిస్తున్నారని చెబుతున్నాడు.

**డా. గేరి హెబెర్మాస్:** తప్పకుండా. మీకా విషయము ముందే అపో. కా. 13లో వ్రాస్తున్నాడు. కాని కాలాగా ఉన్న సమాధిని పౌలు చూచినట్లున్నది. కాళీ సమాధిని విశ్వసించడానికి మరికొన్ని కారణములు కూడా ఉన్నవనుకుంటున్నాను.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** సాక్ష్యములు చూపించబడుతున్నావని మీరెందుకు అనుకుంటున్నారు, సరే, ఆయన సమాధిలో ఉంచబడినాడు, మరి మూడవ రోజున సమాధి కాళీగా ఉన్నాడని లేక కొన్ని రోజులకు ముందు క్రీస్తు చనిపోయాడని ఎందుకు అనుకుంటున్నారు? వ్యతిరేక దిశలో ఆలోచించి చూద్దాము.

**డా. గేరి హెబెర్మాస్:** అది కాళీ సమాధని ఎందుకు అనుకుంటున్నారు?

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** అవును. మరొక మాటలో, అది కాళీ సమాధిని చూపించే సాక్ష్యములు ఏమిటి?

**డా. గేరి హెబెర్మాస్:** ఓహ్, మీరా సమాధి ఎందుకు కాళీగా ఉన్నదని అడుగుతారనుకున్నాను, అయితే ఆయన లేచినందువలన అనినేను చెబుతాను.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** ఇక్కడున్నారు మీరు.

**డా. గేరి హెబెర్మాస్:** సరే, కాళీ సమాధికి సాక్ష్యములు. మంచిది, ఇక్కడ నేను మీకిచ్చే ఒక సూచన ఇస్తున్నాను ప్రాధమిక వ్రాతలలో నుండే: మత సిద్ధాంత వచన భాగములున్న అపో. కా. 13 మరియు 1 కొరింథీ 15 లోని పౌలు క్రమ పట్టికలో. కాని మరొకిన్ని మిగిలిన విషయాలు: యూదులు కాళీ సమాధిని అంగీకరిస్తున్నారు. మనకు మూడు వ్రాతలు కలవు: మత్తయి మాత్రమే కాదు, కాని

మనకు జస్టిన్ మార్టైర్ మరియు టార్టూలియను ఉన్నారు. ఈ మూడు విషయాలలో యూదులు సమాధి కాలీగా ఉన్నదని అంగీకరించారు.

నిజానికి యేసు మరణించిన అదే పట్టణములో శిష్యులు తమ మొట్టమొదటి ప్రసంగమును చేశారు. ప్రతి ఒక్కరికీ మొదటి ప్రసంగము యెరూషలేములో జరిగినదని తెలుసు. దీనికి ఏకీభవించని వారు ఎవ్వరూ ఉండరనుకుంటాను. అయిననూ, ఒక సమస్య ఉన్నది. ఆయన మరణించిన పట్టణములోని కొన్ని రోజుల తర్వాత శిష్యులు ప్రసంగమును ప్రారంభించారు. సమాధి మూయబడి యుంటే ఎవరైనా వచ్చి "ఉహ్, మీరు చెబుతున్న విషయాలలో అబద్ధ మున్నది. అదేమిటంటే ఈ శరీరమే" అని యుండరంటారా. కనుక ఇది ప్రసంగించుటకు అనుకూల స్థలం కాదు. వారు గలిలయలోనో లేక రోములో ప్రసంగించవచ్చు కానీ యెరూషలేములో కాదు. కనుక యెరూషలేము పట్టణమే ఒక సాక్ష్యముగా ఉన్నది.

మొదటే మనకు రుజువు దొరికింది. యూదులు దానికంగీకరించారు. మరియు మీకు తెలుసా, ఒక ప్రత్యేక చారిత్రక నియమున్నది: మీ శత్రువులు అంగీకరించేది సాధారణముగా సత్యమే అవుతుంది. దీనిని శత్రువుల అంగీకార నియమమంటారు. మరి కొందరిని ఇక్కడ నేను చూపిస్తాను. రుడాల్ఫ్ బిల్ట్మాన్ చెప్పేది నిజమే అయితే, మరియు నూతన నిబంధనలో, సువార్తలు సోమవారం ఉదయం మత్తులోనుండి వచ్చినవైతే - క్రీ. శ 80 లో చదివిన వాటిని సువార్తలుగా వ్రాసియుంటే - మీరు స్త్రీలను మాకు సాక్ష్యులుగా భావించరు.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** ఎందుకు?

**డా. గేరి హెబెర్మాస్:** ఇక్కడున్న ప్రజలను నేను నిరుత్సాహపర్చా లనుకొనుట లేదు, కాని మొదటి శతాబ్దములో, న్యాయ ప్రక్రియలో స్త్రీల సాక్ష్యము పరిగణించబడదు. యూదా వ్రాతలు స్త్రీలు అబద్ధికులంటాయి. ఇక ఆసక్తికర విషయమేమంటే, లూకా 24:11, స్త్రీలయిన వారు సమాధి నుండి తిరిగి వచ్చి శిష్యులకు చెప్పినప్పుడు, వారు అబద్ధమును చెబుతున్నారని అనుకున్నారు. వారు కట్టు కథలు చెబుతున్నా రనుకున్నారు. కనుక, నేనే క్రీ. శ. 30 జరిగిన వాటిని క్రీ. శ. 80 లోని వ్రాతలలోనుండి తీసుకుని వ్రాస్తున్నట్లైతే స్త్రీలను నా ప్రధాన సాక్షులుగా చూపించను. కనుక ఇక్కడ మరొక పెద్ద సమస్య వచ్చింది.

అవి కాలీ సమాధిని గురించిన కొన్ని సాక్ష్యములు. మీదగ్గర స్త్రీలున్నారు. మరియు పౌలు గారు ప్రప్రధమైన అంగీకారమును తెలియచేస్తున్నారు. యూదులు అంగీకరించుట కనిపిస్తున్నది. ఇక ఒక పట్టణమైన యెరూషలేము, ఇది చాలా పెద్దది "లేదు- లేదు"; సమాధిలో శరీరమున్న పట్టణములో మీరు ప్రసంగించలేరు. ఇక్కడ నాలుగు విషయాలున్నవి వీటిపై టోనీని స్పందించ మంటున్నాను.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** మంచిది, మనమొక విరామం తీసుకోనున్నాము, టోనీ, మేము తిరిగి వచ్చిన తర్వాత మీ స్పందనను తెలుసుకోనున్నాము. చూస్తూనే ఉండండి.

***

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** మంచిది, మేము వచ్చాము మరియు మనము గొప్ప విషయముపై ఇద్దరు అతిధులతో మాట్లాడుతున్నాము: యేసు మరణమును జయించి లేచినాడా? మనము డా. ఆంటోని ఫ్లూ, ప్రపంచమంతటి చేత గొప్ప తాత్విక నాస్థికుడుగా పరిగణించబడుతున్నాడు; మరియు డా. గేరి హెబెర్మన్, ప్రసిద్ధ క్రైస్తవ తాత్వికుడు చరిత్రకారుడు మరియు యేసు పునరుతానమును గురించిన సాక్ష్యములను వివరించుటలో సిద్ధహస్తుడుగా పిలువబడుతున్నాడు. ఇది ఆసక్తికర చర్చనియాంశము మరియు ముఖ్య చర్చనియాంశము. మరియు టోనీ, డా. హెబెర్మన్ గారు ఇప్పటివరకు కాలీ సమాధిపై చూపించిన సాక్ష్యములను గురించి మీరేమనుకుంటున్నారో చెప్పండి? దానితో మీరు ఏకీభవిస్తారా?

**డా. ఆంటోని ఫ్లూ:** మీరీ విషయముపై ఏమాత్రము వ్యతిరేకించరని నా ఉద్దేశము. ఈ సత్యాలు సత్యాలు మరియు ఈ విషయాలలో అనేకులు సత్యమునుండి పారిపోకుండా ఎదుర్కోడానికి సిద్ధముగా ఉండి, "ఇది ఎప్పటికినీ చెప్పకండి" అంటుంటారని భావిస్తున్నాను. లేదు. ఇది చాలా ముఖ్యమైన చర్చనియాంశమని భావిస్తున్నాను.

**డా. గేరి హెబెర్మాస్:** అంటే కాలీ సమాధిని మీరు అంగీకరిస్తున్నారు?

**డా. ఆంటోని ఫ్లూ:** మంచిది, ఇది ఆసక్తికరమైన సాక్ష్యమని అనుకుంటున్నాను.

**డా. గేరి హెబెర్మాస్:** వందనాలు.

**డా. ఆంటోని ఫ్లూ:** ఎందుకంటే, మీకు తెలుసా, దీనిని అర్ధము చేసుకోవడము చాలా కష్టము.

**డా. గేరి హెబెర్మాస్:** ఇది నాకే జరిగినట్లుగా మునుపు అనిపించింది, సమాధి కాళీగా ఉన్నట్లయితే, మరి భ్రాంతి గురించి అది ఏమి చెబుతున్నది? ఎందుకంటే భ్రాంతి అని చెబితే సమాధిలో శరీరము ఉండాలి.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** మంచిది, అవును, కాని మొదటి ప్రశ్నేమిటంటే, "శరీరము ఏమైపోయింది?"

**డా. గేరి హెబెర్మాస్:** అదేనా మీ ప్రశ్న.

**డా. ఆంటోని ఫ్లూ:** మంచిది, మనకు స్వతంత్రులైన సాక్ష్యులు లేరు. శరీరములను అనేక రకములుగా మార్చగలుగుచూ ఉండవచ్చు. నేనొక సిద్ధాంతాన్ని చెప్పడము లేదు ఎందుకంటే ఎన్నో సంవత్సరాలకు మునుపు జరిగిన సంగతికి అవసరమైన సాక్ష్యాలు పూర్తిగా లభించలేదని అవి నిజమైనదా కల్పితమా అని చెప్పుటకు ఇప్పుడు కెమారాను తీసుకుని సాక్ష్యాములకొరకు ప్రయత్నించడము సాధ్యము కాదు కనుక.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** మంచిది, గేరి, ఇప్పుడు మీ పుస్తకములో, ఇక్కడే ఆపివేసి మీ పుస్తకములోని విషయాన్ని ప్రస్తావిస్తాను, ద హిస్టారికల్ జీసస్, సరేనా. ఒక అధ్యాయమంతా టోనీ మరియు అతని మిత్రులు, ప్రకృతి శాస్త్రవేత్తలు, ఆ శరీరమునకు ఏమయినదనే విషయాన్ని చెప్పడానికి వివాద రకముల పద్దతులను చూపించారు. రెండు నిమిషాలలో వాటిని చెప్పండి. వాటిలో ముఖ్యమైనవాటిని చెప్పండి.

**డా. గేరి హెబెర్మాస్:** మంచిది, ఎన్నో విషయాలను చర్చించాము. కొందరు యేసు సిలువలో చనిపోలేదంటున్నారు, దీనిని నేడు అక్కడి పండితులలో ఎవ్వరునూ బహిరంగముగా చెప్పకున్నప్పటికినీ. ఎవరైనా యేసు సిలువలో చనిపోలేదని అనుకుంటే, మీదగ్గర వైద్య సమాచారమున్నది; మీరు పౌలు మాటలను గ్రహించాలి; మీకు బైబిలుకు వెలుపటి ఆధారాలు ఉన్నవి; మరియు సువార్తలు కూడా ఉన్నవి. అనేక విషయాలు మీదగ్గర కలవు. మీరతనిని ముందే అడిగారు, "శిష్యులు అబద్ధము చెప్పారా?" నిజానికి, కొందరిలానే అనుకుంటారు. దానికతడు, "లేదు" అన్నాడు.

కొందరు శిష్యులు శరీరమును దొంగిలించి తరువాత ఆయన కనిపించినట్లుగా అబద్ధము చెబుతున్నారంటున్నారు. ఇది అంత సరిపోదు ఎందుకంటే వారు మార్చబడినారు. వారిలో అనేకులు తాము విశ్వసించినది నిజమని నమ్మినందుకు చంపబడ్డారు. మనము భ్రాంతి గురించి మాట్లాడుకున్నాము. అది ముఖ్యమైన సిద్ధాంతము ఎందుకంటే ఆయన పాటిస్తున్నది అదే. కొందరు ఇది పురాణ కథ అంటారు. అయితే పురాణ కథలో నున్న సమస్య ఏమిటంటే, ఆ సమస్యలలో ముఖ్య విషయము, ప్రారంభ సమాచారమును అందించిన పౌలు వంటి వ్యక్తి ఇక్కడ ఉన్నారు, పురాణ కథ అనుకున్ననూ అదికూడా నిజమైనదే అయియుండాలి, మీరు కొందరి ప్రత్యేక్ష సాక్షుల దగ్గర వాటిని తీసుకుని వాటిలోనుండి కొన్నిటిని తొలిగించి యుండవలెను. నా ఉద్దేశము, ఉదాహరణకు, గొప్ప జీవిత గాథలైన గొప్ప చక్రవర్తి అలగ్జాండరును గురించిన రచనలు అలగ్జాండరు చనిపోయిన మూడు లేక నాలుగు శతాబ్దాల తర్వాత వ్రాయలేదు. మరియు ఆ సమయము తరువాత ఆ పురాణ కథ మెల్లగా వ్యాపించుట మొదలైనది, అలగ్జాండరును గురించిన అద్భుత సంగతులు, మరొక మాట, అవి క్రీస్తుకు తరువాత జరిగినవి. అవి క్రీస్తు తరువాత జరిగినవి మరియు ఆయన క్రీ. పూ. నాల్గవ శతాబ్దములో నివసించాడు.

కనుక, పురాణ కథలకు, మీయొద్ద ప్రారంభకాల ప్రత్యేక్ష సాక్షులుండుట సమస్యవుతుంది. కనుక ఈ సమాచారం ప్రాకృతిక సిద్ధాంతముకు చెందిన ఆరు లేక ఎనిమిది విషయాలను పాటించలేక పోతున్ననూ ఇది ముఖ్యమైనది అనుకుంటున్నాను ఎందుకంటే మనమిప్పుడు చర్చించుకుంటున్న అంశము భ్రాంతి సిద్ధాంతము మరియు కాళీ సమాధి కూడా దీనికి సమస్యగా ఉన్నదా వచ్చనుకుంటున్నాను. ఎందుకంటే ఇప్పుడు టోనీ ఆ సిద్ధాంతములలో రెండిటిని నిరూపించాలి. భ్రాంతిని కూడా నిరూపించాలి... మంచిది, నిజముగా, ఆయన మూడింటిని నిరూపించాలి. ఆయన పౌలునకు ఒకరకమైన భ్రాంతి కలిగినట్లు నిరూపించాలి; శిష్యులకు మరొకరకపు భ్రాంతి కలిగినట్లు నిరూపించాలి, అతడు ఎంచుకున్న విధానమిదే; అయితే ఇక్కడ ఆయనకు శరీరము మరియు సమాధి సమస్యగా ఉన్నవి. అతడు చెప్పేది నిజమే: వివిధ కారణములతో శరీరాలు సమాధినుండి తొలగించబడుతుంటాయి; ఏమైననూ, ఆయన ఒకే సమయములో శరీరము సమాధిలోనుండి తొలగించబడాలి మరియు శిష్యులకు ఆయన ప్రత్యేక్షత జరగాలి. ఇక మరొక విషయము, తరువాత

పోలు వచ్చాడు. కనుక ఆయన ఈ సిద్ధాంతము లన్నింటినీ పేర్చుతున్నాడు మరియు ఎన్ని నమ్మదగని సిద్ధాంతాలను తీసుకుంటే, నమ్మకము కలుగుట అంత అసాధ్యమౌతుంది....

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** వాటిని వివరించే సమయములో ఏదైనా రచనలను ఆయన వ్రాశాడా.

**డా. గేరి హెబెర్మాస్:** ఎప్పుడైనా, ఏదోఒక సమయములో.

**డా. ఆంటోని ఫ్లూ:** చూడండి అక్కడేమి జరిగిందని ప్రాకృతిక పరముగా నేను చెప్పుట లేదు. ప్రయత్నించుటలేదు... దానికి ప్రకృతి సహితమైన ఆమోదయోగ్య విషయాన్ని తెలియచేయుట సాధ్యమని అనుకొనుట లేదు....

**డా. గేరి హెబెర్మాస్:** కాని మీరు రెండు భ్రాంతి సిద్ధాంతములను అంగీకరిస్తున్నారు.

**డా. ఆంటోని ఫ్లూ:** కాని భ్రాంతి సిద్ధాంతము కూడా ఎంతో సమాచారమును కలిగియుంటుంది అనుకుంటాను. కాని  కాలీ సమాధి సాక్ష్యమును కప్పి యుంచుటకు నేను దీనిని చెప్పుటలేదు.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** టోనీ, మీరు సామూహిక భ్రాంతిని నమ్ముతారా?

**డా. ఆంటోని ఫ్లూ:** దీనిని ప్రక్కను నెట్టివేయవలసిన అవసరము లేదనుకుంటాను. సువార్తలలో ఒక సమూహమును చెందిన ప్రజలు వేరువేరుగా ఒక విషయాన్ని చూచినట్లుగా మరియు అందరూ కలిసి ఆ విషయాన్ని చూచినట్లుగా వేరు చేయబడి లేదు కాని ఇక్కడ వాటిని మనము వేరుచేయాలి అనుకుంటున్నాను. మీకు తెలుసా, "పన్నెండు మందికి కనిపించెనని" వ్రాయబడిన విషయాలు తరువాత చెప్పబడినవి. వారందరికీ దర్శనము కలిగినప్పుడు ఒక చోట కూడుకొనిరనుట వర్గీకరణ వాక్యము కాదు.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** మీరేమనుకుంటారు, గేరి?

**డా. గేరి హెబెర్మాస్:** టోనీ కాగుతున్న నీటిలో మునిగిపోతున్న డనుకుంటాను. మొదటిది, ఎవరునూ అడుగుపెట్టనటువంటి కాలీ సమాధి కనబడుతున్నది. రెండవది, నేను మునుపు చెప్పిన ఆరు కారణములను వివరించలేని శిష్యులకు భ్రాంతి కలిగినదని అంశము ఉన్నది: సమూహములకు ఒకేసారి భ్రాంతి కలుగదు; వారి మానసిక స్థితి సరిగా లేకుండుట; భిన్న సమయములలో,

స్థలములలో, ప్రజలు, వ్యక్తులు భిన్న కార్యములు చేస్తున్నట్లుగా ఉన్నది. కాలీ సమాధి, అది జీవితాలను మార్చలేదు. యాకోబు, పౌలు. అన్ని కారణములకు.

భ్రాంతి చాలా అరుదుగా కలుగుతుంది. అవి ఏయే సందర్భములో జరుగుతుందో మీకు వివరిస్తాను. శారీరక అలసట కలిగినప్పుడు లేక ఎవరైనా మత్తులో ఉన్నప్పుడు; అయితే శిష్యులు అటువంటి స్థితిలో లెరప్పుడు. అందుకే అతడంటున్నాడు, "సమూహముకు భ్రాంతి కలుగదు" కాని 10 లేక 20 మంది ఏవిధమైన వైద్యపరమైన నిరూపణ లేకుండా వ్యక్తిగతమైన భ్రాంతి పొందినట్లుగా చెబుతున్నాడు. కాని అందరూ ఒకేవిధమైన భ్రాంతి కలిగియున్నారంటున్నాడు. ఇది నిజమైన విషయమనుకుంటున్నాను.

**డా. ఆంటోని ఫ్లూ:** ఎవరికైనా చెప్పడానికి సాధ్యము కాదని నేను విశ్వసించినది చెప్పవలసి వస్తే ఇవన్నీ నేను చేయవలసి వస్తుంది: ఒక్కడా ఏమి జరుగుతున్నదనే వాటికి పూర్తి ప్రాకృతిక వివరణ.

**డా. గేరి హెబెర్మాస్:** మీరు మంచిపని చేస్తున్నారు, ఎందుకంటే ప్రతివారికి కలిగిన ప్రత్యేక భ్రాంతిని ఆయన చెబుతున్నాడు…

**డా. ఆంటోని ఫ్లూ:** ఒక నిమిషం ఆగండి. గడిచిన 15 సంవత్సరములలో నును గమనించిన విషయ మేమంటే ఒకటి లేక రెండు అద్భుతమైన సామూహిక భ్రాంతి కలిగిన సందర్భాలున్నవి: నా ఉద్దేశములో "ఫాతిమా అద్భుతము", మీకు తెలుసుకదా.

**డా. గేరి హెబెర్మాస్:** లేక మెడ్జుగోర్జి.

**డా. ఆంటోని ఫ్లూ:** ఇందులో అనేకులు ఏకీభవించలేదు. ఎంతమంది ఏకీభవించారు?

**డా. గేరి హెబెర్మాస్:** యుగోస్లేవియా.

**డా. ఆంటోని ఫ్లూ:** అవును, ఎంతమంది ఏకీభవించారు?

**డా. గేరి హెబెర్మాస్:** వేళల్లో పాల్గున్నారు. కాని దీనికి మరియు ఫాతిమాకు మధ్య ఎదురయ్యే ఏకైక సమస్య అక్కడ వారు మరియా ఆకారములుగా పిలువబడుతున్న వాటితో వస్తే ఇక్కడ శిష్యులు దానికి వ్యతిరేకముగా ప్రవర్తిస్తున్నారు. ఎందుకంటే ప్రజలు లూర్దు యొద్దకు లేక ఫాతిమా యొద్దకు లేక మెడ్జుగోర్జి యొద్దకు వెళుతుంటారు. పదివేల మంది తమ పిల్లలు మరియను

చూస్తుండటాన్ని చూస్తారు. ఒకేఒక్క సమస్య, పదివేలమంది "పరలోకములో సూచన" చూశామని చెబుతారేకాని వారేమి చూడలేదు కాని వారు మరియను చూడలేదు. మరొకటి వారు యేసును కూడా చూడరు.

**డా. ఆంటోని ఫ్లూ:** కాని పరలోకములో జరుగుతున్న వాటిని ప్రకృతి పరిశోధకులు చూస్తున్నట్లున్నారు, చూస్తున్నా రంటారా?

**డా. గేరి హెబెర్మాస్:** అది కేవలము ఊహాయే, పూర్తిగా, భ్రాంతి కాకున్ననూ. సూర్యుడు నడుస్తున్నాడనే విషయాన్ని చెప్పాలనుకుంటే... కెంట్ గారి ఊహకు మరియు భ్రాంతికి మధ్యగల భేదమును చెప్పిన విషయము గుర్తున్నదా? ఊహ అంటే మీరొక విషయాన్ని చూసి అది మరకటిగా భావించుకొనుట. భ్రాంతి అంటే అక్కడేదీ లేకున్ననూ ఉన్నదని భావించుట. మరియు మెడ్జుగోర్జి దగ్గర నిలుచున్నా ప్రజలు తాము ఆకాశములో చిహ్నములను చూస్తున్నట్లుగా చెబుతున్నారు, కాని చివరికి, అక్కడ నక్షత్రాలున్నవి, చెట్లు ఉన్నవి, కొండలు ఉన్నవి, మరియు సూర్యుడు ఉన్నారు. వారేమంటారంటే, సూర్యుడు కదులుతున్నాడు మరియు నక్షత్రాలు కదులుతున్నవి, కాని నిజముగా సూర్యుడు నక్షత్రాలు కదులుతున్నావా. వారు మరియను చూచామని చెప్పడానికిది చాలా పూర్తి భిన్నమైనది. నా ఉద్దేశము, నేను చెప్పేదేమంటే ఆ మెడ్జుగోర్జి దగ్గర, 99. శాతం మంది మరియను చూడరు.

**డా. ఆంటోని ఫ్లూ:** లేదు. లేదు.

**డా. గేరి హెబెర్మాస్:** కాని శిష్యుల సంగతి, అక్కడున్న సమూహమంతా యేసును చూచామని చెబుతున్నారు. కనుక  ఇది కేవలము సారూప్యత అనుకొనుట లేదు. సారూప్యత అనుకొనుట నిజముగా పెద్ద సమస్య అనుకుంటున్నాను. మరియు ఇది కచ్చితముగా సామూహక భ్రాంతి అని అనుకోను. ఇది సమూహక ఊహ అనుకోవచ్చు, కాని ఊహమాత్రమే, మరలా చెబుతున్నాను, మీరేదయినా చూచినప్పుడు కలిగేది: ఎండ మావుల వంటిది, లేక మీ తల పాగా మంచముపైన పెట్టి రాతిరి సమయములో లేచి చూచినప్పుడు ఎవరో అక్కడ నిలుచున్నట్లుగా అనిపిస్తుంది; లేక మాయలా అనిపిస్తుంది. ఇవన్నియూ ఊహలు. కాని భ్రాంతి అనేది దీనికి పూర్తి భిన్నమైనది,

అందుకే నేనిది చెబుతున్నాను. ఆయన 12 లేక 15 లేక 20 మందికి ఒకేసారి భ్రాంతి కలిగినదంటే అది పూర్తిగా భిన్నమైనది మరియు నిరూపించుటకు సాధ్యము కానిది.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** సరే, 15 సంవత్సరాలకు పైబడి టోనీ దీనినే ఆలోచిస్తున్నాడు, మీరు కూడా టోనీ గురించి ఆలోచిస్తున్నారు, ఆలోచించుట లేదా?

అవును. నేను టోనీ గురించే ఆలోచిస్తున్నాను.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** ఆయనకు ఏమి చెప్పాలనుకుంటున్నారు?

**డా. గేరి హెబెర్మాస్:** మంచిది, ఒక ప్రత్యేకమైన విధానములో ఎందుకంటే, ప్రాయులారా, నేను అనేకమంది నాస్తికులతో, అనేక సందేహాత్మకులతో మాట్లాడాను. నేను రెండు మరియు మూడు మరియు ఐదు సంవత్సరాల దూరవిద్యను అభ్యసించాను. మరియు ఇప్పుడు పరిపూర్ణ జ్ఞానము సంపాదించుకొనలేమనే వారిదగ్గర ఎనిమిది సంవత్సరములుగా దూరవిద్యను అభ్యసిస్తున్నాను. కాని టోనీ, దీనిని హృదయపూర్వకముగా చెబుతున్నాను, టోనీ చాలా నాకు తెలిసిన వారందరిలో దయగల, నైతికతగల, నమ్మకమైన నాస్తికుడు. మా యిద్దరి స్నేహము 15 సంవత్సరాల పాతది. నాదగ్గర 1985 లో నా రెండు సంవత్సరాల కూతురు ఆయన ఒళ్ళో కూర్చొని తీయించుకున్న ఫొటో ఉన్నది. ఆయన ఆమెను ముద్దు పెట్టుకోనివ్వకుండా నిద్ర పోనిచ్చేవాడు కాదప్పుడు. ఇప్పుడామె వయస్సు 17 యేండ్లు. అంతకు మునుపువి తరువాత ఫొటోలు కూడా మాదగ్గర కలవు. నా ఉద్దేశము, ఆయన మంచివాడు. కాని నేను కూడా ఆయనకొరకు 15 ఏండ్లుగా ప్రార్థిస్తున్నాను. టోనీ, దేవునికి ఏదియో అసంధ్యమైనది కాదు.

**డా. ఆంటోని ఫ్లూ:** ఒక సమయములో, మనము మరొక్కసారి పరిశుద్ధ పౌలును గమనిద్దామా? నేనది అర్థము చేసుకున్నట్లుగా, దమస్కు మార్గములో జరిగినది ఏమిటంటే ఆయనకొక దర్శనము కలిగినది కాని అతని తోటివారికి కేవలము స్వరము తప్ప మీరేమియూ కనిపించలేదు.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** మంచిది, ఇక్కడే మనము ఆపివేయనున్నాము. మన తరువాతి కార్యక్రమాన్ని దీనినే ప్రశ్నగా తీసుకుని ప్రారంభించనున్నాము. కనుక చూస్తూనే ఉండండి.

ద జాన్ ఆంకర్ బర్గ్ షో

పోస్ట్ బాక్స్ 8977

చట్టనూగా, టన్నెస్సీ37414

మా వెబ్ సైట్: JAshow.org